# భార్యల కొక మాట

# (5:22-24)

"మియామి హెరాల్డ్" అనే పత్రిక - వివాహపు రిసెప్షన్ యింకా జరుగుతూ ఉండగానే యువక బ్రిటిష్ జంట విడిపోడానికి తీర్మానించుకున్న అసాధారణమైన పరిస్థితిని ప్రచురించింది. గతపు లేక మాజీ స్నేహితురాలితో పెండ్లి కుమారుడు మాట్లాడడం పెండ్లి కుమార్తె చూచింది. దానిపై భయంకరమైన వాదన చెలరేగింది. దానితో వివాహం నిజంగా ఆరంభం కాకముందే అది అంతమయ్యింది. వారి వివాహాలు దీర్ఘకాలం కొనసాగని జనులను చూచానుగాని, వివాహపు రిసెప్షన్‌లోనే అంతమైన వివాహాన్ని గూర్చి వినడం యిదే మొదటిసారి.

వివాహాలు జీవితాంతం కొనసాగాలనేది దేవుని కోర్కెయై ఉంది. వివాహితులు యిరువురు ఆయన ఏర్పాటుకు కట్టుబడియున్నట్టయితే, అది జరిగేలా ఆయన మనకు మార్గం చూపుతాడు. ఎఫెసీ. 5లోని చివరి భాగం ఆయన (ప్లాను) ఏర్పాటులో కొంత మనకు చూపించబడింది. దేవుడు కోరిన విధంగా వివాహం కట్టబడడానికి మూలమైన కట్టడపు రాళ్లను అది మనకు యిస్తుంది. పౌలు చెప్పిన సంగతులను ఆచరణలో పెట్టడానికి భార్యభర్తలు శ్రద్ధ చూపినట్టయితే, వాస్తవంగా విడిపోవడం లేకుండాపోతుంది. భార్యలకొక మాటతో పౌలు దీన్ని యిలా ఆరంభించాడు:

> స్త్రీలారా, ప్రభువునకువలె మీ సొంతపురుషులకు లోబడియుండుడి. క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్నలాగున పురుషుడు భార్యకు శిరస్సైయున్నాడు. క్రీస్తే శరీరమునకు రక్షకుడై యున్నాడు. సంఘము క్రీస్తునకు లోబడినట్టుగా భార్యలుకూడ ప్రతి విషయములోను తమ పురుషులకు లోబడవలెను (5:22-24).

భర్తయెడల భార్యకున్న సంబంధాన్ని పౌలు వివరించుతూ, అతని నాయకత్వానికి ఆమె లోబడవలసిందిగా సూచించాడు. తన మార్గాన్నే నెరవేర్చుకునేలా భార్య స్వార్థపూరితమైనదై ఉండకూడదు. వారి జీవితాలను కలిపి స్వాధీనంలో ఉంచుకొనడం ఆమె పని కాదు. ఇష్టపూర్వకంగా భార్య తన భర్త యొక్క నాయకత్వాన్ని వెంబడించ వలసిందిగా దేవుని సంకల్పం పిలుపునిస్తుంది. ఆమె దీన్ని జరిగించినప్పుడు, క్రీస్తును ఘనపరచునదై యుంటుంది.

దేవుని సంకల్పంలో భర్తలకు తన సొంత బాధ్యతలు ఉంటాయి. వాస్తవంగా, పౌలు భార్యలకు చెప్పినదానికి రెండంతలు భర్తలకు చెప్తుతాడు. భార్యలు భర్తలు దేవుని సంకల్పాన్ని తీక్షణంగా తీసుకున్నట్టయితే, విడాకుల విషయంలో పని చేసే న్యాయవాదులు

వేరే విధంగా తన జీవనోపాధి సంపాదించుకొనవలసినవారై ఉంటారు. ఈ పాఠంలో భార్యల కొరకైన ఆయన సంకల్పాన్ని చూద్దాం. తరువాత పాఠంలో భర్తలపై మన దృష్టి నిలుపుదాం.

## లోబడుటకైన పిలుపు

భార్యలకు పౌలు తేటైన హెచ్చరికలనిచ్చాడు: "భార్యలారా, ప్రభువునకువలె మీ సొంతపురుషులకు లోబడియుండుడి." ఇందులో దాపరికం ఏదీలేదు. ఇందులో చిన్న ప్రింటు ఏమీలేదు. కేవలం తేటైన సత్యమే. వ్యక్తిగతమైన హక్కులకు దెబ్బలాడే ఈ కాలంలో, "నీవు నీ సొంత వ్యక్తివైయుండు," మరియు స్త్రీ విడుదల అనే ఈ పరిస్థితుల్లో – లోబడడానికి యివ్వబడిన పిలుపు అనేకమంది స్త్రీలకు నచ్చదు. *Marriage Takes More Than Love* (వివాహానికి ప్రేమకంటె ఎక్కువ కావాలి) అనే తన పుస్తకంలో కారల్ మేహాలు ఈ విషయం చెప్పింది:

> లోబడడమా! ఆ మాటను నేను ఎంతగానో ద్వేషిస్తాను. నా మనస్సులో అది మెదలినప్పుడు, నేను ఊహించగలిగిందంతా జడపదార్థం, తల ఆడించే స్త్రీలాంటిది కూడా కాదు. నేను మరో వ్యక్తి యొక్క ప్రతిబింబమైయుండ నిష్టపడను.
>
> "భార్యలారా, ప్రభువునకువలె మీ సొంతపురుషులకు లోబడియుండుడి" అని అనడంలో అయినా యిక్కడ తెలివిలేని దేవునియొక్క ఆజ్ఞనేమీ నేను ఎదుర్కొనడం లేదు (ఎఫెసీ. 5:22). పైకి అది కన్పిస్తున్నట్టు ఆ వచనం యొక్క అర్థం అది కానొల్లపడదని, అది కేవలం నాగరికతకు సంబంధించిన ప్రతిపాదనయని బైబిలు కాలానికి మాత్రమే అది పరిమితమని అటు దేవునితోను యిటు ప్రతి ఒక్కరితోను నేను వాదించాను. నా తరువాత ప్రయత్నం, "భార్యలారా, **ప్రభువువలె వారు ప్రవర్తించినప్పుడు,** ప్రభువునకువలె మీరు మీ సొంత భర్తలకు లోబడియుండుడి" అని ఆ వచనాన్ని తిరిగి నేను వేరుగా కూర్చడానికి ప్రయత్నించాను. అయితే దాని అర్థం అది కాదని నాకు తెలుసు.
>
> మా వివాహమైన అయిదవ సంవత్సరములో, నేను వాక్యాన్ని పరిశోధించుచూ ఉండగా, యిష్టపూర్వకంగా "ఏదీ వెనుకనుంచుకోకుండ"ని తీరులో నేను యేసుక్రీస్తుకు లోబరచుకున్నట్టే నన్ను నేను జాక్‌కు లోబరచుకొనడం ఈ వచనం యొక్క భావమనే తీర్మానానికి వచ్చి చేరుకున్నాను.
>
> అప్పటివరకు వివాహమంటే 50/50 ప్రతిపాదనయని భావించాను. మరియు జాక్ తన 50 యిస్తే, నేను నాది యిచ్చేదాన్ని, అయినా ఆ 50 శాతం యివ్వడంలో ఎవరివంతు వచ్చిందనే విషయంలో పోట్లాడుకునేవారం. ఆనందదాయకమైన బైబిలు వివాహమంటే (100%) నూటికి నూరు పాళ్ల ప్రతిపాదనయని, భాగస్తులలో ప్రతి ఒక్కరు (100%) నూటికి నూరు పాళ్లు యిష్టపూర్వకంగా యిచ్చేదని, నేను యింకను నేర్చుకొనవలసియుంది.[1]

లోబడుటకు దేవుడు భార్యలకు పిలుపునిచ్చాడు. భార్యలు తన భర్తల యొక్క నాయకత్వాన్ని వెంబడించవలసిందిగా దేవుడు కోరుతున్నాడు. ఆమె యిలా చేస్తుండగా, ఆమె క్రీస్తును గౌరవించినట్టు లేక ఆయనయందు భయభక్తులు కనుపరచినట్టు అది రుజువుచేస్తుంది. ఆయన ఏర్పాటునందు ఆమె నమ్మికయుంచినట్టు అది ప్రదర్శిస్తుందని చెప్ప వీలుపడదు.

నీవు భార్యవైయుంటే, నీవు నీ భర్తకు లోబరచుకుంటున్నావా? నీ వివాహాన్ని నీవొక ప్రేక్షకుని స్థానంలో నిలిచి చూడు. నీ పిల్లలు చూచినట్టుగా నీవు దాన్ని చూడు. తరచుగా వివాదాలు వస్తాయా? నీ సంభాషణ ఫిర్యాదుతోను, నేరం మోపడంతోను లేక అలుకతోను కూడియుంటుందా? నీవు నీ భర్తను కట్టుతున్నావా లేక పడగొట్టుతున్నావా? విషయాలను వశపరచగోరుతున్నావా, నీ స్వాధీనంలో ఉంచుకోగోరుతున్నావా? లేక అతనిని నడిపింప నిస్తున్నావా? నీ భర్త యొక్క నాయకత్వాన్ని నీవు అనుసరించే విధానాన్ని ప్రభువైన యేసు అంగీకరిస్తాడా?

## లోబరచుకొనుటకైన ఉద్దేశం

భార్యలు తన భర్తలకు లోబడుటలో పౌలు ప్రస్తావించిన ఉద్దేశాన్ని ఆలోచించు: "క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్నలాగున పురుషుడు భార్యకు శిరస్సై యున్నాడు" (5:23ఎ). భర్త కుటుంబానికి శిరస్సుగా చేయబడిన దేవుని సంకల్పానికి ఆ ఉద్దేశం జతచేయబడింది. గృహములో పురుషుని స్థానం నాయకత్వానికి సంబంధించిందిగా ఉండాలని దేవుడు ఉద్దేశించాడు. సాంఘీక ఆచారాలకుగాని, లేక నాగరికత సాంప్రదాయాలతోగాని దీనికి ఏ సంబంధం లేదు.

"శిరస్సు" అనే పదం (గ్రీకు.: *kephale*) మేనేజర్‌ను సూచిస్తుంది; అది అధికారాన్ని లేక డైరక్షన్ను నొక్కి చెప్పుతుంది. అది నియంతను, ఇతరుల వద్దనుండి తాను ఏమి పొందగలడో దానికి గుంజుకునే క్రూర అధికారిని సూచింపదు. దానికి బదులు, అక్కరగల రూపంలో బాధ్యతను చేపట్టే ఒకనిని అది సూచిస్తుంది. ప్రజలను వారి మేలుకొరకు అతడు మేనేజ్ చేస్తాడు. తన పర్యవేక్షణ క్రింద ఉన్నవారికి ఆరోగ్యదాయకమైన నడిపింపు నొసంగే ఏర్పాటది.

గృహానికి సంబంధించిన విషయాల్లో ప్రతిదీ వ్యక్తిగతమైన నిర్ణయానికి వదలాలని మన దేశపు పార్లమెంటు ఒక తీర్మానం చేసిందనుకో. కుటుంబంలో భర్త యొక్క నాయకత్వపు పాత్రను అది తొలిగించిందన్న మాటే. ఆ కుటుంబంలోని ప్రతి వ్యక్తిని, తండ్రి యొక్క లేక భర్తకు యొక్క నాయకత్వం నుండి విడిపిస్తుంది? నాయకత్వం లేకుండా కుటుంబం నడుస్తుందా లేక పని చేస్తుందా? కుటుంబం కుటుంబంగా ఉంటుందా?

కార్లు ఎలా నడపాలో ప్రజలకు చెప్పే అధికారం పోలీసువారికి లేదని ప్రభుత్వం చట్టం చేసిందనుకో, ఏమి జరుగుతుంది? ఆ విషయం కేవలం పౌరులకే అప్పగించ బడిందనుకో. ఒకడు రాత్రులందు తన కారు లైట్లు ఆపివేసి, మహా నగరంలో ఉండే ట్రాఫిక్ లైట్లు ఆపమన్న చోట ఆగకుండా, ఏ హద్దులు నియమాలు పాటించకుండా దూసికొని వేగంగా పోతూ ఉంటే ఎలాగుంటుందో ఊహించి చూడు. అట్టిది పని చేస్తుందా? లేదు. ఆలాటిది అక్రమాన్ని, బాధను, చిందరవందరను కలిగిస్తుంది. నగరంలో నీవు అలా కారు నడుపగోరతావా?

సమాజానికి, సంఘానికి, గృహానికి (యింటికి) నాయకత్వం అవసరం. ఇంటి పరిధిలో దేవుడు భర్తలకు నాయకత్వపు పాత్రనిచ్చాడు. భార్యలు ఈ క్రింది విషయాలను

జ్ఞాపకముంచుకోవాలి.

1. లోబడి ఉండడమంటే హీనత కాదు. పురుషుడును, స్త్రీయు దేవుని స్వరూపమందు సృజింపబడినవారే. దేవుని ఎదుట విలువలోను, యోగ్యతలోను వారు సమానులే (గలతీ. 3:28).

2. తన జీవితంలోను, వివాహంలోను పూర్ణ సంతోషం అనుభవించాలంటే లోబడి యుండడం భార్యకు అవసరం. క్రీస్తుకును, ఆయన చిత్తానికిని భార్యగా తాను పూర్ణంగా లోబడియున్నప్పుడే నిజమైన ఆనందాన్ని తాను ఎరుగగలదు.

3. లోబడియుండడంలో భార్య తప్పిపోయినప్పుడు, భర్తకొరకు దేవుడు ఎన్నడూ ఉద్దేశింపని దానిని జరిగించడానికి అతనిని బలవంతం చేస్తుంది. సమస్తాన్ని తన అదుపులో ఉంచుకునేలా అతనిని యుద్ధానికి పురికొల్పి నియంతగా మారేలా చేస్తుంది, లేక తన సొంత యింటిలో తొత్తుగా అతనిని చేస్తుంది.

4. లోబడియుండడమంటే అర్థ రహితమైన విధేయత కాదు. అర్థరహితమైన దుర్భాషలను అంగీకరించుమనిగాని, దేవుని చిత్తానికి విరోధంగా వెళ్లే కార్యాలతో ఏకీభవించమనిగాని దాని అర్థం కాదు.

5. లోబడియుండడమంటే – కుటుంబ తీర్మానాల్లో పాలుపంచుకొనవద్దని గాని, లేక పిల్లల క్రమశిక్షణలో తనకు పాలులేదనిగాని దాని అర్థం కాదు. తన భార్యతో కూర్చుండి భర్త తన నాయకత్వాన్ని వదలుకోడు. లేదా కుటుంబ తీర్మానాలను వివేకంగా చర్చించడంలో తన పాత్రను వీడడు. ఉభయులు కలిసి ఒక తీర్మానానికి రావాలి. అలా జరుగనప్పుడు, భార్య తన భర్త యొక్క నాయకత్వమందు నమ్మికయుంచాలి.

## ముగింపు

భార్యలు తమ భర్తల యొక్క నాయకత్వాన్ని వెంబడించడం అవసరమని దేవుడు ఉద్దేశించియుండకపోయినట్టయితే, వారి బాంధవ్యాన్ని క్రీస్తుకును ఆయన సంఘానికిని పౌలు పోల్చియుంటాడని నేను అనుకోను. భార్య భర్తల మధ్య బహు ప్రాముఖ్యమైన బాంధవ్యాన్ని గూర్చి పౌలు మాట్లాడుతున్నాడు. వారు కలిసి జీవించేకాలమంతటిలో, భార్య భర్తలు క్రీస్తును ఆయన సంఘాన్ని చిత్రిస్తున్నారు. భార్యలారా, మీకూ మీ భర్తలకూ మధ్యనున్న ప్రేమ, లోబడడం అనేవి లోకానికి తెలిసేటట్టు, అందులో ప్రత్యేకించి మీ పిల్లలకు, పిల్లల పిల్లలకు కనుపరచునట్టు మీకు అవకాశం యివ్వబడింది. అది, క్రీస్తుకును సంఘానికి మధ్య ఉన్న బాంధవ్యాన్ని అర్థం చేసికొనేలా అది వారికి సహాయపడుతుంది. మీయందు ఉన్నట్టు వారు చూచేది క్రీస్తునకు చెందేవారిలా వారిని నడిపిస్తుంది.

ఇక్కడ ఆచరణ కొరకైన మూడు సలహాలు భార్యలకు యివ్వబడ్డాయి:

మొదటిది, నీ భర్తకు నీవు ఎంత మంచిగా లోబడియుండాలో చూపుమని ప్రభువును అడగాలి.

రెండవది, నీ భర్త దైవికమైన నాయకత్వపు పాత్ర వహించే అవకాశాలు కల్పించబడేలా చూడు. తనలో ఉన్న అతి శ్రేష్ఠమైనదాన్ని వెలుగులోనికి వచ్చేలా నీవు చేయగలిగిందేదో

అది చేయ్. నీవు అతనికి సహాయం చేయడంలో నీలో ఉన్నది వెలుగులోనికి వస్తుంది.

మూడవది, అతని విషయమైన ఉత్తమ భావాలతో నీ భర్తను ఘనపరచు. సంద్రా ఉడ్ రూఫ్ మిక్ హాలండ్ ఈ మాటలు వ్రాశాడు. అవి అప్‌రీచ్ (*Upreach*) పత్రికలో ప్రచురించబడ్డాయి.

> స్త్రీలారా, పొరుగు పిల్లలతో "కాఫీ – ముచ్చట్లు" విషయంలోగాని లేదా పని చేసే చోట్ల కాఫీ విరామాల్లోగాని భద్రం సుమీ. భర్తలు అక్కడ ఎక్కువగా మంటలో కాల్చబడి, వండబడి ఆ కూడికల్లో కనబడతారు (అలంకారంగా మాట్లాడుతున్నాననుకో). ఉదయం పదిగంటల తిండి సమయంలో ఆ పని జరిగినమీదట సాయంత్రం యింటివద్ద భార్యలను ఎలా ట్రీట్ చేస్తారో అనేది దాని ప్రభావం మీద ఆధారపడియుంటుంది. సూ తన భర్తను గూర్చి ఫిర్యాదు చేస్తుంది, అలాగే గ్రెచెన్ కూడా, అలాటి ఫిర్యాదులతోనే యితరులు వారితో కలుస్తారు. "పురుషులందరు ఒకే రకం" అని అంగీకరించుతూ, ఒకరి విచారంతో మరియొకరు ఏకీభవిస్తారు.
>
> అలాటి దుష్ట చేష్టల చక్రం నిజంగా విరుగగొట్టబడాలని నేను సవాలు విసరుతున్నా. నీ భర్తను గూర్చి ప్రేమపూర్వకమైన ఆలోచనలతో కాలం గడపనారంభించు. అటు తరువాత, "నీ భర్త భయంకరుడు గదా?" అని నీ స్నేహితులు ఆటలాడినప్పుడు నీ జవాబు స్థిరమైనదిగా ఉంచు. అతన్ని యితరుల దృష్టిలో ఘనంగా చిత్రించు.

దయతో నీవు నాతో ఈ ప్రార్థనలో ఏకీభవించు: "దేవా, యింటికొరకైన నీ సంకల్పాన్ని బట్టి నీకు స్తోత్రములు. ప్రభువైన యేసును వెంబడించగోరిన స్త్రీలు నిన్ను ఘనపరచువారై నందుకు స్తోత్రములు. వారు మాకు ఎంతో బలంగా ఉన్నారు. తమ భర్తల నాయకత్వాన్ని అనుసరించే భార్యలనుబట్టి నీకు స్తోత్రం. నీ వాక్యమునకు లోబడుటతో కలిగే ఆనందాన్ని వారికి ప్రసాదించుము. మా కుటుంబాలను బలంగా ఉంచండి. పురుషులలో ఆత్మ సంబంధమైన నాయకులను లేవనెత్తుము. మీరు తమ భార్యలకు, పిల్లలకు దీవెనకరంగా ఉండునట్లు చేయుము. ప్రభువైన యేసును బట్టియు, ఆయన సంఘంగా ఉండడాన్ని బట్టియు, ఆయన మా రక్షకుడైయుండుటను బట్టియు నీకు స్తోత్రములు. యేసు నామములో, ఆమేన్."

---

సూచనలు

[1]Carol Mayhall, quoted in Max Anders, *The Good Life: Living With Meaning in a "Never-Enough" World* (Dallas: Word Publishing, 1993), 177.